

తెలంగాణ చౌక్‌లో జెండాను ఆవిష్కరించి వందనం చేస్తున్న బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, నాయకులు

## ఉద్యమ నాయకుడే రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపారు

**బీఆర్‌ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు**

వేములవాడ, జూన్ 2: వెనకబడిన తెలంగాణ ప్రాంత అభివృద్ధి కోసం ఉద్యమం చేసి, రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని వేములవాడ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పేర్కొన్నారు. సోమవారం వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా, ఆయన హాజరై జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమ పోరాటంలో భాగంగా రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి దేశంలోనే రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రూరల్ పార్టీ మండల అధ్యక్షుడు గోస్కుల రవి, సహకార సంఘం అధ్యక్షులు ఏనుగు తిరుపతిరెడ్డి, సెస్ డైరెక్టర్ రేగులపాటి హరిచరణ్ రావు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, మాజీ జడ్పీటీసీ రవి, నాయకులు తదితరులు ఉన్నారు.

## కార్మిక, ధార్మిక క్షేత్రాల అభివృద్ధే లక్ష్యం

**తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో విప్ ఆది శ్రీనివాస్**

రాజన్న సిరిసిల్ల, జూన్ 2 (నమస్తే తెలంగాణ): కార్మిక, ధార్మిక క్షేత్రాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో సోమవారం నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఆయన మాటల్లోనే.. ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌లో నాలుగు కీలక అంశాలున్నాయి. పేదల సంక్షేమం, సమగ్ర పాలన, రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్‌మెంట్, పారదర్శక సుపరిపాలన లక్ష్యాలకు ప్రాధాన్యత ఇస్తుంది. దేశంలోనే తెలంగాణను అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్‌రెడ్డి కృషి చేస్తున్నారు. అభివృద్ధి, సంక్షేమం సమపాళ్లలో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంలో సఫలీకృతమవుతున్నాం. సిరిసిల్ల నేతన్నలకు చేతి నిండా పనికల్పించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా రాష్ట్రంలోని 64లక్షల స్వశక్తి సంఘ మహిళలకు ఏడాదికి రెండు ఏకరూప చీరల కోసం 4.30కోట్ల మీటర్ల వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లు ఇవ్వగా, పదినెలలపాటు ఉపాధి లభిస్తుంది. 2025–26 స్కూల్ యూనిఫాంల తయారీ 103లక్షల మీటర్లు కేటాయించాం. వేములవాడలో రూ. 50కోట్లతో యారన్ డిపో ఏర్పాటు చేయగా, సబ్సిడీ కింద రూ.6.91 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. భక్తులకు సులువైన దర్శనం, వసతి కల్పించేందుకు శృంగేరి పీఠాధిపతులు, వాస్తు పండితులు ప్రముకుల సూచనలు, సలహాలతో ఆలయ విస్తరణ పనులకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నది. 2024,25 బడ్జెట్‌లో రూ.50కోట్లు, 2025, 26బడ్జెట్‌లో రూ.100 కోట్లు కేటాయించింది. మూలవాగు బ్రిడ్జి నుంచి ఆలయం వరకు రోడ్డు విస్తరణకు రూ.47కోట్లు మంజూరయ్యాయి. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి దశలో 3500 ఇండ్లను మంజూరు చేసింది. ఇప్పటి వరకు 7,808ఇండ్ల నిర్మాణాలకు ఉత్తర్వులు పంపిణీ చేసి మొదటి స్థానంలో నిలిచాం. మధ్యమానేరు ముంపు గ్రామాల ప్రజలకు 4,696 ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసింది. భూసమస్యల పరిష్కారానికే భూభారతి చట్టాన్ని ప్రభుత్వం రూపొందించింది. నర్మాలలోని ఫుడ్‌ప్రాసెసింగ్ ఇండస్ట్రీయల్ పార్కులో ఆగస్త్య కంపెనీ ప్రారంభించాం. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ మహేశ్ బి గితే. అదనపు ఎస్పీ చంద్రయ్య, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సమీకృత కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సందీప్‌కుమార్



ఇల్లంతకుంట : జెండావిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి, నాయకులు



వీర్నపల్లి : జెండాను అవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నేతలు



తెలంగాణ చౌక్ : జెండా ఎగురవేస్తున్న ఎస్పీ

# అట్టహాసంగా ఆవిర్భావ సంబురం

- జిల్లాల్లో ఘనంగా వేడుకలు
- జాతీయ పతాకాలను ఆవిష్కరించిన అధికారులు, నేతలు
- తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు..
- అమరవీరులకు ఘన నివాళి



సిరిసిల్ల రూరల్ : జెండాను అవిష్కరిస్తున్న మండల అధ్యక్షుడు రాజన్న



బోయినపల్లి రూరల్ : జెండాను ఎగురవేస్తున్న కొండయ్య

గాంధీ చౌక్/తెలంగాణ చౌక్/రాజన్న సిరిసిల్ల, జూన్ 2 (నమస్తే తెలంగాణ): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం జిల్లాలో ఘనంగా జరిగాయి. త్యాగాల పునాదులపై ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం 12వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా జిల్లాలో వేడుకలు అంబరాన్ని తాకాయి. జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌక్‌లోని అమర వీరుల స్థూపం వద్ద కలెక్టర్ సందీప్‌కుమార్, ఎస్పీ మహేశ్ బీగితెతో కలిసి విప్ ఆది శ్రీనివాస్ అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా అదనపు జడ్జీ పుష్పలత, సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ సందీప్‌కుమార్, జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మహేశ్ గితే, తెలంగాణ భవన్‌లో బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, తెలంగాణ చౌక్‌లో పట్టణ శాఖ అధ్యక్షుడు జిందం చక్రపాణి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహిచిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరింపజేశాయి.



గాంధీ చౌక్‌లో..

**ఊరూరా జెండా పండుగ..**

సిరిసిల్ల రూరల్/చందుర్తి/బోయినపల్లి రూరల్/ముస్తాబాద్/కోనరావుపేట/వేములవాడ రూరల్/వీర్నపల్లి/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/ఇల్లంతకుంట/రుద్రంగి, జూన్ 2: మండల కేంద్రంలో బస్‌స్టాండ్ ఆవరణలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు ద య్యాల కమలాకర్, మండల పరిషత్ కార్యాలయంలో నాయకులతో కలిసి ఎంపీడీవో నటరాజ్, తహసీల్దార్ కార్యాలయంలో తాసీల్దార్ పుష్పలత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ అశో క్, మార్కెట్ కమిటీ కార్యాలయంలో మా ర్కెట్ కమిటీ చెర్మన్ చెలుకల తిరుపతి జా తీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గంగం స్వరూపారాణి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేగావత్ తిరుపతి, నాయకులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి జెండావిష్కరించారు. ముఖ్య అతిథిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు పాల్గొన్నారు. గంభీరావుపేట మండలకేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ పార్టీ, జాతీయ జెండాలను మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, గ్రామాల్లోని పార్టీ కార్యాలయల్లో జెండా ఆవిష్కరించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వర్స కృష్ణహరి బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించారు. వీర్నపల్లి మండల కేంద్రంలో తహసీల్దార్ ముక్తర్‌పాషా, ఎంపీడీవో అబ్దుల్ వాయిద్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజిరెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ ఎల్లాగౌడ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. వేములవాడ అర్బన్, వేములవాడ రూరల్ ఎంపీపీ కార్యాలయాల ఎదుట ఎంపీడీవోలు మల్హోత్రా, శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్‌లు విజయప్రకాశ్‌రావు, అబుబాకర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. కోనరావుపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో శంకర్‌రెడ్డి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య జాతీయ జెండాలను ఎగురవేశారు. ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు బొంపెల్లి సురేందర్‌రావు పట్టణాధ్యక్షుడు ఎద్దండి నర్సింహ్మారెడ్డి మండల సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, పోతుగల్ సహకార సంఘంలో అధ్యక్షుడు తన్నీరు బాపురావు జాతీయ జెండా అవిస్కరించారు. బోయినపల్లి మండల కేంద్రంలో సోమవారం రోజు మండల బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవతరణ దినోత్సవంలో భాగంగా పార్టీ శ్రేణులుతో కలిసి మండలాధ్యక్షుడు కత్తెరపాక కొండయ్య జాతీయ జెండాను ఎగరవేసి అనంతరం బీఆర్‌ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అలాగే మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జడ్పీ సీఈవో వినోద్ తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో నారాయణరెడ్డి వివిధ పార్టీల నాయకులు జాతీయ పతాకం ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. చందుర్తి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. తంగళ్లపల్లి మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గజభీంకార్ రాజన్న ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. మాజీ ఎంపీపీ పడిగెల మానస, సింగిల్‌విండో చైర్మన్ బండి దేవదాస్‌గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోడి అంతయ్య తదితరులు పాల్గొన్నారు.



వేములవాడ రూరల్ : వేములవాడ ప్రాథమిక సహకార సంఘంలో ..



రుద్రంగి: బస్‌స్టాండ్ ఆవరణలో..



చందుర్తిలో..



కోనరావుపేట : జెండా ఆవిష్కరించిన బీఆర్‌ఎస్ నేతలు



ముస్తాబాద్ : జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

## ఐక్యతతో సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



భూమి పూజ చేస్తున్న కొండూరు రవీందర్‌రావు

గంభీరావుపేట, జూన్ 2: సంఘ సభ్యులందరూ ఐక్యతతో ఉంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు సూచించారు. మండలంలోని గోరంటాలలో సోమవారం రెడ్డి సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆయన హాజరై ప్రారంభించారు. సభ్యులందరూ ఒకే చోట సమావేం కావడానికి వేదిక ఏర్పాటు చేసుకోవాడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, నేతలు కొమిరిశెట్టి లక్ష్మణ్, రాజారాం, ఏనుగు కేశవరావు, మోతె రాజిరెడ్డి, సదాశివరెడ్డి, మహేశ్ యాదవ్ తదితరులు ఉన్నారు.

### రైతులకు ఎల్ టీలోన్లు అందజేత

కోనరావుపేట, జూన్ 2: మండలకేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో కర్షకమిత్ర ద్వారా మరిమడ్ల గ్రామానికి చెందిన తోట్ల లింబయ్యకు రూ.6 లక్షలు, బైరి సాయికుమార్ రూ.5 లక్షలు, తోట్ల లింగవ్వకు రూ. 4 లక్షలు, బావుసాయిపేటకు చెందిన లావుడ్య రాంజీకి రూ. 4 లక్షలు, అడవిపదిరెకు చెందిన తిప్పారం బ్రహ్మయ్యకు రూ.10 లక్షలు ఎల్‌టీలోన్లు మంజూరు కాగా, చైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి చెక్కులను అందజేశారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా సొసైటీ పని చేస్తుందని వారు పేర్కొన్నారు. డైరెక్టర్ కరెడ్ల రమేశ్‌రెడ్డి, సీఈవో కేశవు పాల్గొన్నారు.

### రాజన్న ఆలయం విస్తరణపై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన

వేములవాడ టౌన్,జూన్ 2 : రాజన్న ఆలయ విస్తరణ పనులపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు. రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్‌హౌస్‌లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు, పట్టణ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. రూ.76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటటివ అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు.

**రాజన్న ఆలయ కోడెలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాలలోని కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయశాఖ కమిషనర్ ఎస్ వెంకట్‌రావు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తిప్పాపురంలోని గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాతో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్థపతి వల్లి నాయగన్, ఆలయ ఈవో వినోద్‌రెడ్డి, ఈఈ రాజేశ్, డీఈ మధు రఘునందన్ తదితరులున్నారు.

### నకిలీ విత్తనాలు విక్రయిస్తే చర్యలు

బోయినపల్లి రూరల్, జూన్ 2: మండలకేంద్రంతో పాటు స్తంభంపల్లి, కొదురుపాక గ్రామాల్లోని విత్తన విక్రయ కేంద్రాలను సోమవారం మండల వ్యవసాయ అధికారిని కే ప్రణిత తనిఖీ చేశారు. దుకాణంలోని పత్తి విత్తనాలను పరిశీలించారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఆమె వెంట రుద్రంగి మండల అధికారి ప్రియదర్శిని, బోయినపల్లి ఎస్సై రాజ్ కుమార్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

### రేపు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

కోనరావుపేట, జూన్ 2: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈనెల 4న విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదికను నిర్వహించనున్నట్లు సెస్ ఏఈ దివ్య ఒక ప్రకటనలో తెలిపారు. వేములవాడ సబ్ డివిజన్ పరిధిలోని వేములవాడ పట్టణం, వేములవాడ రూరల్, అర్బన్, బోయినపల్లి, చందుర్తి, రుద్రంగి, కోనరావుపేట మండలాలకు చెందిన సహకార విద్యుత్ సరఫరా సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు తమ విద్యుత్ సమస్యలను పరిష్కారించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## పొరపాట్లు జరుగకుండా జాగ్రత్త వహించాలి

**ప్రజావేదికలో డీఆర్డీఏ శేషాద్రి**

వేములవాడ రూరల్, జూన్ 2: మస్టర్‌లో, జాబ్‌కార్డులో కొట్టివేతలు లేకుండా జాగ్రత్త వహించాలని డీఆర్డీఏ శేషాద్రి సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 17 గ్రామాల్లో 2024–25లో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పనుల అడిట్ కార్యక్రమంలో భాగంగా ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈజీఎస్ పనుల్లో చిన్న చిన్న పొరపాట్లు జరిగితే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. సంవత్సర కాలంగా మండలంలోని 17 గ్రామాల్లో రూ .2 కోట్ల ఈజీఎస్ పనులు జరుగగా సామాజిక తనిఖీ బృందం పనులను తనిఖీ చేశారు. అనంతరం ప్రజావేదికలో అడిట్ బృందం తనిఖీలు బయటపడ్డ తప్పులను చూపించారు. అనంతరం ఉపాధి కూలీలకు కల్పించాల్సిన పనులపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి రామారావు, శేఖర్, టీఏలు, కార్యదర్శులు, ఫీల్డ్ అస్టెంట్లు పాల్గొన్నారు.

### విద్యార్థుల సంఖ్యను పెంపొందించేందుకు కృషి చేయాలి

చందుర్తి, జూన్ 2: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేందుకు కృషి చేయాలని మండల విద్యాధికారి వినయ్ కుమార్ సూచించారు. మండలంలోని విద్యావనరుల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు 2025–2026 విద్యా సంవత్సరమునకు సంబంధించిన ఉచిత పాఠ్యపుస్తకాలను ఎంఈవో వినయ్ కుమార్ సోమవారం పంపిణీ చేశారు. ఇక్కడ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వంగ తిరుపతి ,గడప రఘుపతి రావు , తదితరులు ఉన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

వీర్నపల్లి, జూన్ 2: మండలంలోని కంచర్ల గ్రామానికి చెందిన ఒడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు, బీఆర్‌ఎస్ నాయకుడు రమేశ్ కూతురు సంతోష ఇటీవల కుటుంబ కలహాలతో ఆత్మహత్య చేసుకోగా, బీఆర్‌ఎస్ నేతలు సోమవారం పరామర్శించారు. మాజీ జడ్పీ కో ఆప్షన్ చాంద్ పాషా, బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు గుగులోత్ సురేశ్ నాయక్, బీఆర్‌ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు సామల్ల దేవరాజు, నాయకుడు లింబాద్రి, మహేందర్ ఉన్నారు.

### మండలంలో గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు

బోయినపల్లి రూరల్, జూన్ 2 : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి చట్టంలో భాగంగా భూ సమస్యలు పరిష్కరించుకోవడానికి గ్రామాల వారీగా రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఎమ్మార్వో నారాయణ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 3 తేదీన దుంద్రపల్లి, విలాసాగర్ 4న అనంతపల్లి, విలాసాగర్ 5న మల్కాపూర్, వరదవెల్లి 9న కోరం కొదురుపాక 10 కోరెం ,నర్సింగాపూర్, 11న బురుగుపల్లి నర్సింగాపూర్ 12న స్తంభంపల్లి ,కొత్తపేట 13న స్తంభంపల్లి ,మానువాడ 16న బోయినపల్లి, మల్లాపూర్ 17న బోయినపల్లి లో రెవెన్యూ సదస్సులు ఉంటాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### కానిస్టేబుల్‌పై యువకుల దాడి

కోనరావుపేట, జూన్ 2: మండలంలోని రామన్నపేటలో పోచమ్మ బోనాల పండుగ సందర్భంగా బందోబస్తుకు వెళ్లిన కానిస్టేబుల్ రవిపై ఇద్దరు యువకులు దాడికి పాల్పడ్డారు. బోనాలను ఆలయానికి తరలిస్తున్న క్రమంలో యువకులు ఘర్షణకు పాల్పడగా విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ తన ఫోన్‌లో వీడియో తీశారు. ఈ క్రమంలో గమనించిన యువకులు కానిస్టేబుల్‌పై దురుసుగా ప్రవర్తించడమే కాకుండా ఓ యువకుడు ఫోన్ లాక్కోవడం, మరో యువకుడు దాడి చేయగా తలకు బలమైన గాయమైంది. దీంతో విధులకు అటంకం కలిగించిన ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగుల విధులపై ఎవ్వరూ ఆటంకం కలిగించిన ఉపేక్షించేది లేదని చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ రాహుల్‌రెడ్డి తెలిపారు.

### 11న అరుణాచలంకు ప్రత్యేక బస్సు

వేములవాడ రూరల్, జూన్ 2: వేములవాడ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఈ నేల 11న అరుణాచలంకు ప్రత్యేక బస్సును ఏర్పాటు చేసినట్లు వేములవాడ డిపో మేనేజర్ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమిళనాడులోని అరుణాచల గిరి ప్రదక్షణ చేయాలనుకునే భక్తుల కోసం పౌర్ణమి సందర్భంగా జూన్ 11న ప్రత్యేక బస్సును నడిపిస్తున్నామన్నారు. జూన్ 9న సాయంత్రం వేములవాడ బస్టాండ్ నుంచి బయలు దేరి కరీంనగర్‌కు చేరి అక్కడి నుంచి హైదరబాద్ మీదుగా అరుణాచలం బలుదేరుతుందన్నారు. జూన్ 10వ తేదీ రాత్రి అరుణచలంకు చేరుకుంటుందన్నారు. గిరప్రదక్షణ అనంతరం జూన్ సాయంత్రం బస్సు తిరిగి వేములవాడకు బయలుదేరుతుందన్నారు. ఆసక్తి ఉన్న భక్తులు అరుణచలం వేళ్లాలనుకునే వారు ఒక్కొక్కరికి రూ .4500 టికెట్ ధరను నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు టీజీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలో బుక్ చేసుకోవాలన్నారు. సమాచారం కోసం ఫోన్ నంబర్ 9959225926, 7382851826, 9440521412ను సంప్రదించాలన్నారు.

## తండ్రిని హతమార్చిన తనయుడు

**దేవుడితండాలో దారుణ హత్యా**

చందుర్తి, జూన్ 2 : మండలంలోని సనుగుల అనుబంధ గ్రామం దేవుడి తండాలో సోమవారం సాయంత్రం దారుణ హత్య జరిగింది. గ్రామానికి చెందిన జాటోత్ తిరుపతి (40) తనయుడు రాజేశ్ కారుతో గుద్ది దారుణంగా హత్య చేశాడు. తిరుపతి మద్యానికి బానిసై ఇంట్లో గొడవలు చేస్తున్నాడనే ఉద్దేశంతో తనయుడు హత్య చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతికి భార్య అమీన మధ్య ఘర్షణ జరుగగా, జోక్యం చేసుకున్న కుమారుడు రాజేశ్ కారుతో గుద్ది చంపాడు, తీవ్రంగా గాయపడ్డ తిరుపతిని 108 అంబు లెన్సులో దవాఖానకు తరలిస్తుండగా, మార్గ మధ్యంలో మృతి చెందాడు. తిరుపతి హార్వెస్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అంజయ్య సందర్శించి, హత్యకు గల కారణాలను తెలుసుకున్నారు. శవాన్ని పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. గతంలో తిరుపతిపై మూడు కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు.



తిరుపతి (ఫైల్ ఫొటో)

### ఖనిజ సంపద కోసం మారణ హోమం

వేములవాడ, జూన్ 2: ఛత్తీస్‌గఢ్ ఖనిజ సంపదను కార్పొరేట్ వర్గాలకు దోచిపెట్టేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం మారణ హోమం చేస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. సోమవారం వేములవాడలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా జెండాలను ఆవిష్కరించి మాట్లాడారు. అక్కడి సహజ వనరులను కార్పొరేట్ వర్గాలకు ధారాదత్తం చేసేందుకు ధమన కాండ నిర్వహిస్తుందని ఆరోపించారు. శాంతి చర్చలకు ఆహ్వానించాల్సిందిగా కోరినప్పటికీ నరమేధం చేశారని ఆరోపించారు. వేములవాడ పట్టణ కమిటీ నియమించామని ఇందులో పట్టణ కార్యదర్శిగా దేవరాజు, సహాయ కార్యదర్శిగా శాంతలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు, కె.వి అనసూర్య తదితరులు ఉన్నారు.

### బడీడు పిల్లలు పాఠశాలలో ఉండాలి

వేములవాడ, జూన్ 2: బడీ ఈడు పిల్లలు తప్పనిసరిగా పాఠశాలలో ఉండే విధంగా చూడాలని జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం అన్నారు. వేములవాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో నిర్వహించిన సమావేశానికి సోమవారం ఆయన హాజరై మాట్లాడారు. అంగన్వాడీల అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని కూడా ప్రతి అంగన్‌వాడీ కేంద్ర పరిధిలో నిర్వహించాలన్నారు. ప్రతి గ్రామంలో బడీడు పిల్లలు ఉన్నట్లయితే పూర్తి వివరాలు సేకరించి తప్పనిసరిగా పాఠశాలలో ఉండేలా చూడాలన్నారు. ఇందుకు సంబంధించిన సర్వే కూడా చేయాలని చెప్పారు. కార్యక్రమంలో సీడీపీవో సౌందర్య, సూపర్వైజర్ నిర్మల, అంజమ్మ అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

### ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గం

కోనరావుపేట, జూన్ 2: మండల కేంద్రంలో నూతనంగా ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా దండు మహిపాల్, ఉపాధ్యక్షుడిగా కోలకాని నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా రాస రవీందర్‌రెడ్డి, కార్యదర్శిగా దూర్ల నారాయణ, కోశాధికారిగా ఎం సంజీవ్, సలహాదారులుగా పాక మహేశ్, కస్తూరి కిషన్‌రెడ్డి, కే దశరథరెడ్డి, కే రాజు, ఏ రఘు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వురు అభినందనలు తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED TEACHERS
To teach:
Pre-Primary and Primary (All subjects)
High School (Hindi, English, Social)
Interested candidates can walk-in the school between 9 AM to 5 PM on all working days.
VISHWA BHARATHI GROUP OF SCHOOLS
Annapurna Colony, NTPC, Ramagundam
9700745078 9849176409

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

WANTED STAFF
Applications are invited from the qualified candidates to teach the following subjects for D.Ed Course.
• Lecturers for All Subjects (M.A, M.Sc & M.Ed with 55% marks in concern Subject.
• Eligible & Interested Candidates may send their Bio-Data with all Xerox copies of certificates on or before.
04-6- 2025 10 am to 04 pm at College.
JYOTHI COLLEGE OF ELEMENTARY EDUCATION
Thandoor (V), Thangallapally (M) Rajanna Siricilla (D)
Cell: 9966494046, 9491472549, 9490865347